# ఏ ఎండకా గొడుగు

—హాదిల



ఈ సంఘటన జరిగిన కొన్ని రోజులకు మ
సంఘటన జరిగింది.

మా ఆఫీసరుకు పైన ఇంకో ఆఫీసరు
వచ్చాడు. వచ్చిన వారం రోజులకే తనిఖీకి మా
ఆఫీసరును వెంట తీసుకొని వచ్చాడు.
ఆఫీసులో అన్నీ ఖచ్చితంగా తనిఖీ చేసి పెద్ద ఆఫీ
పించుకున్నాడు.

ఈ ఆఫీసర్ల తత్వం చాలా తమాషాగా ఉం
నాపై ఆఫీసరు నా ఆఫీసుకు తనిఖీకి వచ్చి
పోజు ఇప్పుడు లేదు. ఎందుకంటే మా ఇద్దరికీ
డైన పై ఆఫీసరు ఉండటంతో.

రాత్రి భోజన సమయానికి అందరం హో
చేరాము.

"భోజనం చేద్దామా సార్..." పైఆఫీసరును నా
ఆఫీసరు అడిగాడు.

"భోజనమా...నో....నో.....యు డే
సాటర్ డే....సాటర్ డే, సన్‌డే, థర్స్‌డే వన్
నైట్ ఓన్లీ టిఫిన్.... దట్సాల్.... ఇవాళ వెంకటే
స్వామికి ప్రీతికరమైన రోజు.... మనం తప్ప
హారంతోనే గడపాల్సిన రోజు. ఏమంటారు.....

"అవున్సార్.... నేనూ శనివారం ఉంటాసార్
మీరు భోజనం చేస్తారేమో అని అడిగా. పదండిసార్
ముగ్గురం టిఫిన్ తీసుకొందాం....." అంటూ
రూమ్‌లోకి దారి తీసారు మా నాస్తిక శిఖామణి.

ఆరోజు నన్ను అలా దులిపేసిన మా ఆఫీ
ఇవాళ శనివారం ఉండటానికి కారణం
కాదు. మా ఇద్దరి పై ఆఫీసరు. ఆయనే
దేవుడు.... మొగుడు.

ఆరోజు ఎన్నన్నా పట్టించుకోకుండా
ఎదురుగా ఫలహారం చేయగల ధైర్యం నాకు
డిచ్చాడు. మా నాస్తిక శిఖామణి మాపై ఆఫీస
ఇవాళ వంత పాడాడు ఎదురు తిరగలేక.

నాబోటి వాళ్ళకు దేవుడంటే భక్తి మాత్రమే.
ఇలాంటి నాస్తికులకు భక్తిలేదు. భయం ఎక్కువ.

ఆరోజుఉదయం పై ఆఫీసరుగారితో క్యాంపు కెళ్ళాల్సి వచ్చింది. పగలల్లా అవీ ఇవీ తనిఖీ చేయటంతో సరిపోయింది. రాత్రి భోజన వేళయింది.

"భోజనం చేద్దాం పద" అంటూ హోటలుకు దారితీశారు ఆఫీసరు.

"మీరు భోజనం చేయండి సార్. నేను ఈపూట టిఫిన్ తీసుకుంటా. భోజనం చేయను" అన్నా నేను. ఆరోజు శనివారం.

'ఏం శనివారమా! శనివారం లేదూ.... గాడిద గుడ్డూలేదు. పదండి హాయిగా భోజనం చేద్దాం. శనివారం రాత్రి అన్నం తినకూడదా! తింటే ఏమవుతుంది? అరగదా! వెంకటేశ్వరస్వామికొట్టాడా! చదువుకొన్న వాళ్ళుకూడా ఇలా మూఢంగా ప్రవర్తిస్తే ఎలా...

మా ఆఫీసర్ యువకుడు. మామూలుగా యువకుల్లో ఉండేరక్తం ఆయనలోనూ ఉంది. పైగా నాస్తికుడు — శనివారాలు, మడులు, ఆవారాలు అంటే ఆయనకు వళ్ళుమంట.

"ఈ శనివారాలూ ఫలహారాలు...ఐ డోంట్ లైక్... మీరు ఇలా పాడయిపోవడం ఏదీ అన్నం తినకుండా గురువారాలు, శనివారాలు, ఆదివారాలు ఉండటం నాకేం నచ్చలేదు."

"సారీ సర్! నేను ఈపూట ఫలహారం తప్ప ఇంకేం తినను. మీరేమీ అనుకోకండి సార్..."

'నేను అనుకోవటం కాదయ్యా! మీరు ఈ దేవుడి పిచ్చిలో పడి ఉపవాసాలు ఉంటే మీకు ఒరిగేది ఏంటీ అని..... మీ పిచ్చిగానీ...."

తనకుదేవుడి మీద ఉన్న కసినంతా కక్కేయటం మొదలు పెట్టాడు. భోజనం చేస్తున్నంత సేపూ ఏవేవో విమర్శించటం నాకేమీ నచ్చలేదు. అయినా ఆయన మా పైఆఫీసరు. ఏమీ ఎదురు మాట్లాడకుండా అక్కడే ఫలహారం ముగించేశాను. నాతోపాటు ఇంకా ఆఫీసులో ఎవరెవరు ఆదివారాలు, శనివారాలు, గురువారాలు ఉంటూంటారో అడిగి తెలుసుకొన్నాడు. ఆయన తీరు చూస్తూంటే ఏదో ఆజ్ఞాపత్రం జారీ చేసే వాడిలా —ఉపవాసాలు, దేవుడు, భక్తి ఇదంతా వెత్తంటూ ఉన్నాడు.

